సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

అధికారులు సమన్వయంతో పని చేయాలి

■ న్యూఇండియా లిటరసిని జయప్రదం చేయాలి ■ కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, ఫిబ్రవరి 29: త్వరలో ప్రారంభం కానున్న న్యూఇండియా లిటరసి కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో గురువారం న్యూఇండియా లిటరసి ప్రోగ్రాం(ఎన్ఐఎల్‌పీ) ప్రారంభంపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఐఎల్‌పీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 15 ఏళ్లకు పైబడి నిరక్షరాస్యులైన వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఇంటింటి సర్వే ద్వారా జిల్లాలో 19,808 మందిని గుర్తించామన్నారు. యూడైస్ యాప్ ద్వారా వారి వివరాలు నమోదు చేసి ఆన్‌లైన్ ద్వారా బోధనా తరగతుల అనంతరం పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తించి సర్టిఫికెట్ అందించాలని వివరించారు. సమావేశంలో డీఈవో వాసంతి, ఆర్‌డీవో కౌసల్య, డీడబ్ల్యూవో ఎం శారద, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, జిల్లా ఎస్‌టీ సంక్షేమ అధికారి సౌజన్య, డీఐఈవో మాధవరావు, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ పాల్గొన్నారు. అనంతరం భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో క్యాంపస్ అంబాసిడర్‌గా గుర్తించిన విద్యార్థినీ విద్యార్థులతో ప్రావీణ్య ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. క్యాంపస్ అంబాసిడర్లు ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. సదస్సులో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహమూర్తి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బాల కృష్ణ, జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఫాతిమా బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం

ఆటోలో నుంచి ఎగిరిపడి విద్యార్థినికి తీవ్రగాయాలు

కాజీపేట, ఫిబ్రవరి 29 : కాజీపేట ఫాతిమా బ్రిడ్జిపై స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటోను వెనుక నుంచి కారు ఢీకొట్టింది. దీంతో ఓ విద్యార్థిని ఆటోలో నుంచి రోడ్డుపై పడడంతో తీవ్ర గాయాలైన ఘటన గురువారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫాతిమా పాఠశాల విద్యార్థినులను తీసుకుని ఓ ఆటో ఫాతిమా బ్రిడ్జి పైనుంచి కాజీపేట వెళ్తున్నది. వెనకాలే వస్తున్న కారు, స్కూల్ ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో 6వ తరగతి చదువుతున్న ఎన్ అశ్విత (11) ఆటో నుంచి ఎగిరి రోడ్డుపై పడిపోయింది. కాగా, అశ్వితకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు దవాఖానకు తరలించారు. ఈ ఘటనతో బ్రిడ్జిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేయించి ఆటో, కారును పీఎస్‌కు తరలించారు. కాగా, బాలిక కిందపడిన సమయంలో ఎలాంటి భారీ వాహనాలు రాకపోవడంతో అశ్విత ప్రాణాపాయం నుంచి బయట పడిందని స్థానికులు అంటున్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANAMUKONDA
I.A. NO. 1471 OF 2023
IN O.S. NO. 805 OF 2022
Between:
Akkoju Hema and another
.....Petitioners/ Plaintiffs
AND
Akkoju Prameela (died) and Others
.... Respondents/ Defendants
To,
1. Akkoju Ushasri, D/o. Late. Satyanarayana, Age: 44 years, Occ: house wife, R/o. 3-4-37, Sudhanagar, Hanamkonda.
2. Maheshwaram Shobha Rani, D/o. late Satyanarayana, Age: 56 years, Occ: Govt.Teacher, R/o. 3-4-165, New Rayapura, Hanamkonda.
3. Vangala Shailaja, D/o. late. Satyanarayana, Age: 54 years, Occ: Housewife, R/o. 6-5-127, Sudha nagar, Hanamkonda, Warangal.
NOTICE
Please take-notice that the above named plaintiff filed a suit against you mother and others for recovery of money, and petitioner/ plaintiff has filed above petition under order XXII rule 4 of CPC bring you the addresses are legal heirs of late AKKOJU PRAMEELA The above case is posted to 13-03-2024 for your appearance.
Therefore, it is hereby informed that, you are require to appear in person or through an advocate and to file written statement if any, before the above court on 13-03-2024 at 10.30 A.M. otherwise the matter will be decided as per law.
//By order of the court //
Sd/- CH.CHIDAMBARNATH,
ADVOCATE-WARANGAL, SRI SHIVANANDA LAHARI, H.No. 11-23-2175, Ganesh Nagar, Teacher's Colony, Desaipet Road, Warangal.

'భూములను కాపాడాలి'

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 29: వరంగల్ ఎనుమాముల ప్రాంతంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ పలువురు వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ముసలమ్మకుంటలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు విక్రయించేందుకు యత్నిస్తున్నారని, రియల్ వ్యాపారులు అక్రమంగా పత్రాలు సృష్టిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే, కోటచెరువు, చిన్నవడ్డేపల్లి చెరువును ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో ఎంసీపీఐ నగర కమిటీ సభ్యుడు పరిమెళ్ల గోవర్ధన్‌రాజు, శిరీష, పద్మ, ప్రేమలత, అన్నపూర్ణ పాల్గొన్నారు.

'పౌరుల హక్కులకు భంగం కలిగించొద్దు'

నల్లబెల్లి/హసన్‌పర్తి, ఫిబ్రవరి 29: ఎవరైనా ప్రజల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లబెల్లి తహసీల్దార్ రాజేశ్ హెచ్చరించారు. కొండాపూర్‌లో గురువారం పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఎంపీవో కూచన ప్రకాశ్, ఆర్ఐ రాజేంద్రప్రసాద్, కార్యదర్శి రజిత పాల్గొన్నారు. అలాగే, హసన్‌పర్తిలోని జయగిరి బలరాంనాయక్ తండాలో పౌరహక్కులపై తహసీల్దార్ చల్లా ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

బాధ్యతల స్వీకరణ

పరకాల, ఫిబ్రవరి 29 : పరకాల ఆర్డీవోగా కే నారాయణ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఆర్డీవోగా విధులు నిర్వర్తించిన శ్రీనివాస్ బదిలీ కాగా ఆయన స్థానంలో భూపాలపల్లి జిల్లాలో స్పెషల్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నారాయణను పరకాలకు బదిలీ చేశారు.

నియామకం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 29 : కేయూ నూతన పరిపాలనా అధికారులను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అకడమిక్ ఆడిట్ డీన్‌గా కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ హనుమంత్, ఆర్ట్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్‌గా సోషియాలజీ విభాగ ఒప్పంద అధ్యాపకుడు పుల్లా రమేశ్‌ను నియమించారు.

'ప్రజాభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్'

నల్లబెల్లి, ఫిబ్రవరి 29: బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ అధికారం చేపట్టి ప్రజాభివృద్ధిని విస్మరించిందన్నారు. ఇలాంటి కాంగ్రెస్ కుటుంబ పాలనకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతున్నదని ఆరోపించారు. ఎమెల్యే హరీశ్ బాబు, ఎడ్ల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును.
నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

ఎస్‌టీపీ నిర్మాణ పనులను ప్రారంభించాలి

■ మిగతా డివిజన్లలో ఏర్పాటుకు కృషి
■ మేయర్ గుండు సుధారాణి

గిర్మాజీపేట : అధికారులతో మాట్లాడుతున్న మేయర్ సుధారాణి

గిర్మాజీపేట, ఫిబ్రవరి 29: రామన్నపేటలో మురుగునీటి శుద్ధీకరణ కేంద్రం (ఎస్‌టీపీ) నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె రామన్నపేటలో బల్దియా సహకారంతో ఆస్కీ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఎస్‌టీపీ నిర్మాణ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అమృత్ పథకంలో భాగంగా రామన్నపేటలో పైలట్ బేస్‌గా ఎస్‌టీపీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోజూ 1500 లీటర్ల మురుగునీటిని శుద్ధి చేస్తారన్నారు. ఏడాది పాటు ట్రయల్ రన్ నిర్వహిస్తారని, ఈ ప్రక్రియ విజయవంతమైతే మిగతా డివిజన్లలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని మేయర్‌వెల్లడించారు.ఆగ్రోమార్ఫ్ ప్రతినిధులకు బల్దియా తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆస్కీ ప్రతినిధులు డాక్టర్ రాజ్‌మోహన్‌రెడ్డి, అవినాశ్, ఓంప్రకాశ్, ఆగ్రో మార్ఫ్ ప్రతినిధి డాక్టర్ ఆకాంక్ష అగర్వాల్, బీఆర్ఎస్ నాయకులు ఎండీ షఫీ, శ్రీరాముల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను భావితరాలకు తెలుపాలి

కరీమాబాద్ : మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు తెలియజేయాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. వరంగల్ 32వ డివిజన్‌లోని ఎస్ఆర్ఆర్‌తోటలో గురువారం బొడ్రాయి ప్రతిష్ఠాపనకు ఆమె భూమి పూజ చేశారు. ప్రజల శ్రేయస్సు కోసం ఏర్పా టు చేస్తున్న ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పల్లం రవి, కే వేణుగోపాల్, బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం అందిస్తున్న జీఎంపీఎస్ నాయకులు

గొర్ల పంపిణీకి నగదు బదిలీ చేయాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం అందజేత

ధర్మసాగర్, ఫిబ్రవరి 29 : గొర్ల పంపిణీ కోసం నగదు బదిలీ చేయాలని గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరికి జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు శతబోయిన రమేశ్ యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. ప్రమాదవశాత్తు మరణించిన గొర్ల కాపరులకు రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, జిల్లాలో 7,318 మందికి గొర్లను పంపిణీ చేయాల్సి ఉండగా అందులో 2,225 మంది డీడీలు తీశారని వీటిలో 1,135 మందికి పంపిణీ చేశారని మిగతా 1,079 మందికి గొర్లను పంపిణీ చేయాలని పేర్కొన్నారు. నగదు బదిలీ ద్వారా గొల్ల కురుమల బ్యాంక్ అకౌంట్లలో డబ్బులు వేయాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి సంబంధిత ప్రిన్సిపల్ కార్యదర్శితో మాట్లాడతానని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేశ్, చిన్న రాజు, కమిటీ సభ్యులు మామిళ్ల కుమార్, చిరంజీవి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే బండి సంజయ్ గ్రామాల పర్యటన

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 29: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజ య్ ఓట్లకోసమే గ్రామాలను పర్యటిస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకులు బొజ్జపురి అశోక్ ముఖర్జి, కోడూరి సరోజన, కొలుగూరి రాజు, అదరి రవీందర్, కేతిరి లక్ష్మా రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం మండలంలోని ముల్కనూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు భీమదేవరపల్లి మండలానికి కరీంనగర్ ఎంపీ నిధులు ఎన్ని వెచ్చించారో చెప్పాలని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బండి సంజయ్ మతం పేరిట ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు లింగమూర్తి, శంకర్, సుదర్శన్‌రెడ్డి, వీరస్వామి, వెంకటరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి

దీక్షలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ నాయకులు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 29: చట్టసభల్లో బీసీ, ఈబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ వంగరలోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఇంటి వద్ద గురువారం నవ సంఘర్షణ సమితి చైర్మన్ పంజాల జైహింద్ గౌడ్ దీక్ష చేపట్టారు. పార్లమెంట్‌లో బీసీలకు ప్రాతినిధ్యంపై బిల్లు ప్రవేశపెట్టే వరకు ఉద్యమం చేస్తామన్నారు. దీక్షకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నవ సంఘర్షణ సమితి కో ఆర్డినేటర్ పెండ్యాల మధుసూదన్, ఎండీ సలీం, కాలేరు రామోజీ, తీగల రమణ, విక్రమ్ పటేల్, మంచాల వెంకటస్వామి, కుమారస్వామి, కండె సుధాకర్, పరకాల నాగయ్య పాల్గొన్నారు.

రేపు అమరుల బంధుమిత్రుల సదస్సు

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అమరుల బంధుమిత్రుల సంఘం సభ్యులు

హనుమకొండచౌరస్తా, ఫిబ్రవరి 29: హనుమకొండలోని అంబేద్కర్‌భవన్‌లో 2న(శనివారం) విప్లవోద్యమం మీద నిషేధం, అక్రమ కేసులు, ఎన్ఐఏ దాడులకు వ్యతిరేకంగా సదస్సు నిర్వహిస్తున్నట్లు అమరుల బంధుమిత్రుల సంఘం సభ్యులు పద్మకుమారి, అంజమ్మ, శాంత, భవాని తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. వక్తలుగా ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే (సాహిత్య విమర్శకురాలు), బీ అనురాధ(వియ్యుక్క ఎడిటర్), సాదినేని వెంకటేశ్వర్లు, ఎన్ వేణుగోపాల్, పాణి, ప్రొఫెసర్లు సూరేపల్లి సుజాత, హరగోపాల్, అరసవిల్లి కృష్ణ పాల్గొంటారని పేర్కొన్నారు. సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పౌరహక్కుల సంఘం సభ్యుడు పాణి, చైతన్య సంఘం కన్వీనర్ కళమ్మ పాల్గొన్నారు.

నిట్ ఒప్పందం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 29: సీఎస్ఐఆర్‌తో నిట్ గురువారం ఒప్పందం చేసుకున్నది. వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి న్యూఢిల్లీలోని సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎస్ఐఆర్-సీఆర్ఆర్ఐ) డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం ఫరిదా, రవాణా, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థి థీసిస్ పర్యవేక్షణ, అకడమిక్ అండ్ రీసెర్చ్ కోసం ఒప్పందం చేసుకున్నారు. ఎంఓయూపై సంతకం చేసి ఒకరికొకరు మార్పిడి చేసుకున్నారు.

వృద్ధురాలి మృతి

రాయపర్తి, ఫిబ్రవరి 29: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. గురువారం తెల్లవారుజామున రాయపర్తిలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఏపీజీవీబీ ఎదుట గుర్తుతెలియని వాహనం ఢీకొని మండల కేంద్రానికి చెందిన చింతనూరి ఆండాళమ్మ(70) అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వడ్డె సందీప్ కుమార్ తెలిపారు.

కాల్వల్లో పూడికతీత

చెన్నారావుపేట, ఫిబ్రవరి 29: మండల కేంద్రంలోని కోపాకులు చెరువు చివరి ఆయకట్టు పంట కాల్వల్లో పూడికతీత పనులను గురువారం మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి ప్రారంభించారు. లోడి సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన పూడికతీత పనులు చేపట్టారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కో ఆర్డినేటర్లు బాసాని ఆర్లరెడ్డి, కోట నగేశ్, బొంత సారయ్య, కుసుమ సురేశ్, రైతులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 29: వరంగల్ ములుగురోడ్డులోని సప్తధామంలో ఈ నెల 3న శివానంద గురుకుల్ ట్రస్ట్ వరంగల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. ముందుగా 9848423133 సెల్ నంబర్‌కు మెసేజ్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ట్రస్టీలు సాయి నారాయణ, సదాశివుడు, రేపాల రామచందర్, ఉమాశంకర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II-ADDL.JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT: DEVARAKONDA
STC.NI.No. 23 OF 2022
Between:
Jitta Hari Krishna, S/o. Venkataiah
...Complainant/Petitioner
AND
Gali Shiny Priya, D/o. Gali Raja Reddy
...Accused/Respondent
NOTICE
To,
H.No.1-1-675, Siddhartha Nagar, Kazipeta VTC, Hanamkonda, PO RE College, Sub District-Hanmakonda, Warangal District, Telangana-506004.
...Accused/Respondent
Whereas the above said Complainant/ Petitioner filed the above said case STC NI No.23 of 2022 against you before the above Hon'ble Court, the said case is posted on 28-03-2024 for your appearance. So you are hereby instructed to appear before the Hon'ble Court on 28-03-2024 at 10.30 am in person or through an advocate, failing which the mater will be decided on merits.
//By Order of the Court//
Yadishwar.N
1-44, Marriguda V&M, Nalgonda District-508254, T.S. Cell No. 9398604124

IN THE COURT OF THE HON'BLE II-ADDL.JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT: DEVARAKONDA
STC.NI.No. 20 OF 2022
Between:
Tuppari Raghu, S/o. Narsimha
...Complainant/Petitioner
AND
Gali Shiny Priya, D/o. Gali Raja Reddy
...Accused/Respondent
NOTICE
To,
H.No.1-1-676, Siddhartha Nagar, Kazipeta VTC, Hanamkonda, PO RE College, Sub District-Hanmakonda, Warangal District, Telangana-506004.
...Accused/Respondent
Whereas the above said Complainant/ Petitioner filed the above said case STC NI No.20 of 2022 against you before the above Hon'ble Court, the said case is posted on 28-03-2024 for your appearance. So you are hereby instructed to appear before the Hon'ble Court on 28-03-2024 at 10.30 am in person or through an advocate, failing which the mater will be decided on merits.
//By Order of the Court//
Yadishwar.N
1-44, Marriguda V&M, Nalgonda District-508254, T.S. Cell No. 9398604124

PUBLIC NOTICE
Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Eruvala Shyam, S/o. Gopal Rao, Age: 43 years, Occ: Business, R/o: H.No. 2-8, Chinthalapally village Elkathurthy mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard
SCHEDULE OF THE PROPERTY
All that the house with open place house number 1-2, (Assessment No.6) admeasuring to an extent of 484.25 Square yards OR 404.83 Square meters, Tin house building plinth area 1231.96 Square feet's, within the boundaries bounded on:
North: Land of Sukine Gopal
South: House of Kandukuri Bhadraiah
East: GP Road
West: House of Durgunala Laxman
Is situated at Chinthalapally village Elkathurthy mandal of Hanamakonda dist
Date: 27-02-2024
Sd/- G. LAXMANA MURTHY, Advocate
Huzurabad. Cell No. 94403 69866

కొత్త విషయాలు నేర్చుకోవాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

హనుమకొండ సబర్బన్, ఫిబ్రవరి 29 : శిక్షణ తరగతుల ద్వారా కొత్త విషయాలు నేర్చుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి సూచించారు. ఎన్పీడీసీఎల్ నార్తర్న్ పవర్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో మీటర్ రిలే టెస్టింగ్(ఎంఆర్‌టీ)పై ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముగింపు కార్యక్రమం నక్కల గుట్టలోని విద్యుత్ భవన్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫీల్డ్‌లో వచ్చే సమస్యలు ముందుగా గుర్తించి శాశ్వత పరిష్కారాలు కనుక్కోవాలని సూచించారు. అంతరాయాలు లేని విద్యుత్‌ను వినియోగదారులకు అందించడానికి కృషి చేయాలన్నారు. సీజీఎం హెచ్ఆర్‌డీసీ ప్రభాకర్, ఇన్‌చార్జి డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, అశోక్‌కుమార్, సదల్‌లాల్, మోహన్‌రావు, సీజీఎంలు మధుసూదన్, అశోక్, కిషన్, రాజు చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా బేసిన్ అధ్యాయానికి వరంగల్ నిట్ ఒప్పందం

ఒప్పంద పత్రాలను అందుకుంటున్న వరంగల్ నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 29 : కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమక్షంలో వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, నేషనల్ రివర్ కన్జర్వేషన్ డైరెక్టరేట్ (ఎన్ఆర్‌సీడీ) ప్రాజెక్ట్ డైరెక్టర్ అశోక్‌కుమార్ ఒప్పంద పత్రాలపై సంతకం చేశారు. న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దీక్షా వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ.. 'ఎంవోఏ 10 సంవత్సరాల పాటు ఉంటుందని, సంవత్సరానికి రూ.2.09 కోట్లు చొప్పున మొదటి మూడు సంవత్సరాలకు మంజూరైందన్నారు. పని పురోగతి ఆధారంగా మిగిలిన సంవత్సరాలకు బడ్జెట్ నిర్ణయిస్తారని, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్‌లోని వాటర్ అండ్ ఎన్విరాన్‌మెంట్ విభాగానికి చెందిన ఫ్యాకల్టీ సభ్యుల బృందానికి ప్రొఫెసర్ ఎస్‌వీ ఉమామహేశ్ నాయకత్వం వహిస్తారని పేర్కొన్నారు. గంగా నది తరహాలో నదుల పరిశుభ్రత కోసం ఆరు నదుల కండిషన్ అసెస్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్ ప్లాన్(సీఏఎంపీ)పై అధ్యయనం చేస్తామన్నారు. మహానది, నర్మద, గోదావరి, కృష్ణా, కావేరి, పెరియార్ నదీ పరీవాహక ప్రాంతాల అధ్యయనం కోసం 12 ఐఐటీలు, నిట్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

రిటర్న్ కార్డుల పంపిణీకి స్పెషల్ డ్రైవ్

■ మార్చి 31లోగా తీసుకెళ్లాలి ■ డీటీసీ పుప్పాల శ్రీనివాస్

వరంగల్, ఫిబ్రవరి 29 : రవాణా శాఖ కార్యాలయానికి రిటర్న్ అయిన డ్రైవింగ్ లెసెన్స్ కార్డులను తిరిగి పంపిణీ చేసేందుకు ఆర్టీఏ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్ తెలిపారు. రెండేళ్ల కాలంలో హనుమకొండ జిల్లాలోనే సుమారు 4 వేలకు పైగా కార్డులు రిటర్న్ వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో మరో 4 వేల వరకు ఉంటాయని తెలిపారు. ఈ కార్డులను మార్చి 31 లోగా తీసుకెళ్లాలని కోరారు. ఆయా జిల్లాల పరిధిలోని ఆర్టీఏ కార్యాలయాల్లో దరఖాస్తుదారులు వెళ్లి కార్డులను తీసుకోవాలన్నారు. కార్డులు తీసుకెళ్లని వారు మళ్లీ అడ్రస్ మార్పునకు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మార్చి 1 నుంచి ఆయా జిల్లాల ఆర్టీఏ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి కార్డులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఒరిజినల్ రసీదు లేదా ఆధార్ కార్డుతో దరఖాస్తుదారులు రావాలని సూచించారు. హనుమకొండ ఆర్టీఏ కార్యాలయంలో నెల రోజుల పాటు కార్డులు అందజేస్తారని ఆయన పేర్కొన్నారు.

కేయూ ఆర్ట్స్ డీన్‌గా జ్యోతి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 29 : కేయూ ఆర్ట్స్ విభాగాల డీన్‌గా తెలుగు విభాగ ఆచార్యులు ఏటూరి జ్యోతిని నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. 2007లో విశ్వవిద్యాలయంలో ఆమె సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు. గతంలో విభాగాధిపతిగా, పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలిగా, మహిళా అధ్యయన కేంద్రం, ఎస్సీ, ఎస్టీ సెల్ సంచాలకురాలిగా పనిచేశారు. 106 పత్రాలను జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో సమర్పించారు. నాలుగు పుస్తకాలకు సంపాదకీయం వహించారు. ఆచార్య బన్న ఐలయ్య ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో జ్